ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 29.08.2026 సమయం. 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు నుండి ఉజ్బెకిస్తాన్, కిర్గిజ్‌స్థాన్‌లలో నాలుగు రోజుల పర్యటనకు బయలుదేరి వెళ్ళనున్నారు.

2. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆరు రోజుల పర్యటన నిమిత్తం అమెరికాకు చేరుకున్నారు.

3. నేపాల్ టిబెట్‌లలో సంభవించిన ఆకస్మిక వరదల కారణంగా మృతుల సంఖ్య 579 కు పెరిగింది, 1924 మంది గల్లంతయ్యారు.

4. దేశంలో చక్కెర కొరత లేదని, సరసమైన ధరలకు తగినంతగా లభించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం తెలిపింది.

---------------------------

**PM-TASHKENT**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు నుండి ఉజ్బెకిస్తాన్, కిర్గిజ్‌స్థాన్‌లలో నాలుగు రోజుల పర్యటనకు బయలుదేరి వెళ్ళనున్నారు ఉజ్బెకిస్తాన్ అధ్యక్షుడు షవ్‌కత్ మిర్జియోయెవ్ ఆహ్వానం మేరకు ప్రధాన మంత్రి తాష్కెంట్‌లో పర్యటించనున్నారు. ప్రధాన మంత్రి ఉజ్బెకిస్తాన్‌లో పర్యటించడం ఇది నాలుగోసారి. తన రెండు రోజుల పర్యటనలో భాగంగా, భారత్-ఉజ్బెకిస్తాన్ మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు మోదీ, అధ్యక్షుడు మిర్జియోయెవ్‌తో ప్రతినిధి స్థాయి చర్చలు జరుపుతారని ప్రధాన మంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.

**NSD**

-------------------------

**SITHARAMAN-US**

ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆరు రోజుల పర్యటన నిమిత్తం అమెరికాకు చేరుకున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆమె జీ20 ఆర్థిక మంత్రుల సమావేశంలో పాల్గొనడంతో పాటు, పెట్టుబడి అవకాశాలపై చర్చించేందుకు సీఈఓలు, వ్యాపార నాయకులతో సంప్రదింపులు జరుపుతారు. కెనడాలో జరిగిన తొలి భారత్-కెనడా ఆర్థిక, ద్రవ్య చర్చలలో పాల్గొన్న మూడు రోజుల పర్యటన అనంతరం, సీతారామన్ గురువారం చికాగోకి చేరుకున్నారు. చికాగోలో, మంత్రి ప్రముఖ పెట్టుబడిదారులతో రౌండ్‌టేబుల్ సమావేశంలో పాల్గొని, ప్రైవేట్ రంగంలోని ప్రముఖ సీఈఓలు, అధ్యక్షులు, సీనియర్ ప్రతినిధులతో సమావేశమవుతారు. భారత్ లో పెట్టుబడి అవకాశాలు, ఆర్థిక దృక్పథం, భారత్-అమెరికా మధ్య వ్యాపార, పెట్టుబడి భాగస్వామ్యాలను బలోపేతం చేసే అంశాలపై ఈ చర్చలు కేంద్రీకృతం కానున్నాయి.

**NSD**

-------------------------

**FUR REV INDIA - NEPAL FLASH FLOOD**

నేపాల్ లో బుధవారం సంభవించిన ఆకస్మిక వరదల వల్ల 320 మంది భారత పౌరులు ఇప్పటికీ ఆచూకీ లేకుండా పోవటం లేదా గల్లంతు కావడం జరిగిందని విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. నిన్న న్యూఢిల్లీలో విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్, మీడియాతో మాట్లాడుతూ, ఇతర దేశాల పౌరసత్వం కలిగిన భారత సంతతికి చెందిన సుమారు 100 మంది ఆచూకీ ఇప్పటికీ తెలియలేదని చెప్పారు. త్రిశూలి-1 జలవిద్యుత్ ప్రాజెక్టులో పనిచేస్తున్న 63 మంది భారత పౌరులను నేపాల్ సైనికులు రక్షించినట్లు ఆయన తెలిపారు. చైనా వైపు చిక్కుకుపోయిన మరో 96 మంది భారత పౌరులు భూమార్గం ద్వారా సురక్షితంగా నేపాల్‌కు చేరుకున్నారని, వారిని స్వదేశానికి రప్పించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని జైస్వాల్ చెప్పారు.

**(బైట్ - రణధీర్ జైస్వాల్)**

కాగా, పది టన్నుల మానవతా సహాయంతో మూడవ విమానం కాఠ్మండుకు బయలుదేరింది. విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ ఈ విషయాన్ని ఒక సామాజిక మాధ్యమం పోస్ట్‌లో తెలియజేశారు. ఈ సహాయంలో పోర్టబుల్ జనరేటర్ సెట్లు, డిగ్నిటీ కిట్లు, ఆహార ప్యాకెట్లు, నీటి శుద్ధి మాత్రలు ఉన్నాయని మంత్రి తెలిపారు. నేపాల్‌లో కొనసాగుతున్న సహాయక, రెస్క్యూ ప్రయత్నాలకు భారత్ తన మద్దతు కొనసాగిస్తుందని డాక్టర్ జైశంకర్ పునరుద్ఘాటించారు. అంతకుముందు, భారతదేశం రెండు విమానాల్లో 47 టన్నులకు పైగా అత్యవసర సహాయ సామాగ్రిని పంపింది.  ఇదిలా ఉండగా నేపాల్ నుంచి క్షేమంగా దేశానికి చేరిన తమిళనాడుకు చెందిన 21 మంది యాత్రికుల బృందాన్ని విదేశాంగ మంత్రి డాక్టర్ జైశంకర్ నిన్న న్యూఢిల్లీలో కలిశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, రక్షణ చర్యలకు గాను నేపాల్ ప్రభుత్వానికి, దాని సైన్యానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

**(బైట్ - డాక్టర్ జైశంకర్)**

చైనా వైపు, చిక్కుకున్న సుమారు 400 మంది భారత పౌరులు సురక్షితంగా ఉన్నారని  వారి కుటుంబాలతో సంప్రదింపులు జరుపుతున్నారని జైస్వాల్ తెలిపారు.  వారిని మన దేశానికి రప్పించడానికి బీజింగ్‌లోని భారత రాయబార కార్యాలయం స్థానిక అధికారులు, ఆ బృందాలకు నేతృత్వం వహిస్తున్న వారు,  ట్రావెల్ ఏజెంట్లతో సమన్వయం చేస్తున్నారని తెలిపారు. నేపాల్ అభ్యర్థన మేరకు, భారత్ ఒక టన్నెల్ రెస్క్యూ బృందాన్ని  పంపిస్తోందని జైస్వాల్ తెలిపారు.  విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖలో ప్రభుత్వం ఒక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసిందని, అది నిరంతరం పనిచేస్తోందని జైస్వాల్ తెలిపారు. కాఠ్మండు,  బీజింగ్‌లోని భారత రాయబార కార్యాలయాలు కూడా 24 X 7 హెల్ప్‌లైన్‌లను ఏర్పాటు చేశాయని జైస్వాల్ అన్నారు.

**(బైట్ - రణధీర్ జైస్వాల్)**

కాగా, నేపాల్  టిబెట్‌లలో సంభవించిన  ఆకస్మిక వరదల కారణంగా మృతుల సంఖ్య 579 కు పెరిగింది, ఇంకా 1924 మంది గల్లంతయ్యారు. సహాయక బృందాలు నదీ తీరాల్లో,

శివారు నివాస ప్రాంతాల్లో ప్రాణాలతో ఉన్నవారి కోసం, వరదల్లో కొట్టుకుపోయిన మృతదేహాల కోసం గాలిస్తున్నాయి.

**NSD**

------------------------

**SCINDIA - SANCHAR SAATHI**

దేశవ్యాప్తంగా ఒకే నెలలో పోగొట్టుకున్న లేదా అపహరణకు గురైన మొబైల్ హ్యాండ్‌సెట్‌లను రికవరీ చేసి చరిత్ర సృష్టించిన 'సంచార్ సాథీ' కార్యక్రమాన్ని కమ్యూనికేషన్ల శాఖ మంత్రి జ్యోతిరాదిత్య ఎం. సింధియా నిన్న కొనియాడారు. జూలై నెలలో 77 వేల 692 మొబైల్ హ్యాండ్‌సెట్‌లను రికవరీ చేయడానికి సంచార్ సాథీ కార్యక్రమం సహాయపడిందని ఆయన ఒక సామాజిక మాధ్యమం పోస్టులో తెలిపారు.

**NSD**

------------------------

**REV. FOREX RESERVES**

ఆగస్టు 21తో ముగిసిన వారాంతానికి దేశ విదేశీ మారక నిల్వలు 12.4 బిలియన్ డాలర్లు (USD) పెరిగి, రికార్డు స్థాయిలో 729.3 బిలియన్ డాలర్లకు చేరుకున్నట్లు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తెలిపింది. RBI గణాంకాల ప్రకారం, ఈ నిల్వల్లో అతిపెద్ద భాగమైన విదేశీ కరెన్సీ ఆస్తులు ఈ వారంలో 9.4 బిలియన్ డాలర్లు పెరిగి 591.3 బిలియన్ డాలర్లకు చేరుకోగా, బంగారు నిల్వలు 2.8 బిలియన్ డాలర్లు పెరిగి 114.2 బిలియన్ డాలర్లకు చేరాయి.

**NSD**

------------------------

**REV GOVT - SUGAR**

దేశంలో చక్కెర కొరత లేదని, సరసమైన ధరలకు చక్కెర తగినంతగా లభించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం తెలిపింది. ఈ మధ్య కాలంలో ఎక్స్-మిల్ చక్కెర ధరలు సుమారు 20 శాతం తగ్గాయని, రిటైల్ చక్కెర ధరలు కూడా తగ్గడం ప్రారంభించాయని వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ పేర్కొంది. చక్కెర లభ్యత తగినంతగా ఉండటానికి, దేశీయ మార్కెట్లో కృత్రిమ సరఫరా కొరతను నివారించడానికి అనేక చర్యలు తీసుకున్నట్లు మంత్రిత్వ శాఖ తెలిపింది.

**NSD**

-------------------------

**IMD-WEATHER**

ఈరోజు ఒడిశాలోని కొన్ని ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (IMD) ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. అదే సమయంలో బీహార్, ఛత్తీస్‌గఢ్, తూర్పు మధ్యప్రదేశ్, గంగానది తీరా పశ్చిమ బెంగాల్, జార్ఖండ్, ఉత్తరాఖండ్ ఈశాన్య రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది.

**NSD**

-------------------------

**PM - MANN KI BAAT**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రేపు ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారమయ్యే 'మన్ కీ బాత్' కార్యక్రమంలో దేశ, విదేశీ ప్రజలతో తన ఆలోచనలను పంచుకోనున్నారు. కాగా నెలవారీగా ప్రసారమయ్యే ఈ రేడియో కార్యక్రమంలో ఇది 137వ సంచిక. ఈ కార్యక్రమం ఆకాశవాణి, దూరదర్శన్ నెట్‌వర్క్ అంతటా, ఏఐఆర్ న్యూస్ వెబ్‌సైట్‌లో, న్యూస్ ఆన్ ఎయిర్ మొబైల్ యాప్‌లో ప్రసారం అవుతుంది. అలాగే, ఏఐఆర్ న్యూస్, డీడీ న్యూస్, పీఎంఒ, సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖల యూట్యూబ్ ఛానెళ్లలో కూడా ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. హిందీ ప్రసారం ముగిసిన వెంటనే ఈ కార్యక్రమ తెలుగు అనుమాదాన్ని వినవచ్చు.

**NSD**

-------------------------

**TELANGANA GOLD MINING JV**

భవిష్యత్ లో చేపట్టే బంగారు గనుల తవ్వకం ప్రాజెక్టుల కోసం కర్ణాటకకు చెందిన హట్టి గోల్డ్ మైన్స్‌తో జాయింట్ వెంచర్ ఏర్పాటు చేసేందుకు ఉండే అవకాశాలను పరిశీలించాలని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సింగరేణి అధికారులను ఆదేశించారు. ఈ ప్రాంతంలో తన పర్యటనలో భాగంగా రెండవ రోజు కర్ణాటకలోని రాయచూర్ జిల్లాలో ఉన్న హట్టి యూటీఐ బంగారు గనులను సందర్శించిన సందర్భంగా ఆయన ఈ సూచనలు చేశారు.

**NSD**

-------------------------

**SJ::SUMIT MP-I**
**29.08.2026**
**TELANGANA GOLD MINING JV**

Telangana Deputy Chief Minister Bhatti Vikramarka has directed Singareni officials to explore a joint venture with Karnataka's Hatti Gold Mines for future gold mining projects. He gave these instructions during a visit to the Hatti and UTI gold mines in Raichur district, Karnataka, on the second day of his tour to the region.

The Deputy CM, who also holds the Finance and Energy portfolios, said combining the technical expertise of both public sector companies could improve India's domestic gold production. He noted that Hatti Gold Mines has vast experience in gold exploration, mining, processing and refining, and suggested that Singareni's technical skills in coal and mineral mining be combined with this experience.

Bhatti Vikramarka said gold plays a key role in the country's

**SAPTHAGIRI, RNU,HYDERABAD/MAIL0525**

**SITHARAMAN-US**

Finance Minister Nirmala Sitharaman arrived in the US for a six-day visit, during which she will participate in the G20 Finance Ministers' eeting

and hold talks with CEOs and business leaders to discuss investment opportunities. Sitharaman reached at Chicago's O'Hare International Airport on Thursday following a three-day visit to Canada, where she took part in the inaugural India-Canada Economic and Financial Dialogue.In Chicago, the ministerr will participate in a roundtable conference with prominent investors and engage with leading CEOs, presidents and senior representatives of the private sector. The discussions will focus on India's investment opportunities, economic outlook and areas for strengthening business and investment partnerships between India and the United States. Sitharaman will also visit the Polsky Centre for Entrepreneurship and Innovation at the University of Chicago, where she will exchange perspectives on entrepreneurship, innovation, technology commercialisation and strengthening linkages with India's rapidly expanding startup and innovation ecosystem. The Union finance minister will later interact with members of the Indian community in Chicago.

**PM-TASHKENT**

Prime Minister Narendra Modi will embark for his two day visit to Uzbekistan today. The Prime Minister will visit Tashkent at the invitation of the President of Uzbekistan, Mr. Shavkat Mirziyoyev. This will be Prime Minister's fourth visit to Uzbekistan. Prime Minister's Office in a statement said that during his two-day visit, Mr Modi will hold delegation-level talks with President Mirziyoyev to further strengthen the strategic partnership between India and Uzbekistan. More from Our Correspondent…
(V/C-SUSHIL)

During the visit, both Leaders will have discussions on the entire gamut of issues of bilateral Importance in Tashkent. India is among top 10 trade partners of Uzbekistan with bilateral trade of around one billion which is the result of the manifold increase of the trade in the last few years. Medical, Mining and Defence are few of the important sectors in which there is a lot of potential for cooperation. India has longstanding and wide-ranging cooperation with Uzbekistan in the field of defence. A Joint Working Group on Defence was established in 2019. India and Uzbekistan regularly participate in joint military exercises "DUSTLIK", and the seventh edition of this exercise was conducted in Uzbekistan in April 2026. In View of this, the visit of PM Modi becomes very important and is expected to lay the foundation for further cementing strategic and business partnership between both countries.

**PM - MANN KI BAAT**

Prime Minister Narendra Modi will share his thoughts with the people of the country and abroad in the Mann Ki Baat programme on Akashvani at 11 AM on Sunday. It will be the 137th episode of the monthly radio programme. The programme will be broadcast across the entire Akashvani and Doordarshan network, the AIR News website, and the Newsonair mobile app. It will also be live-streamed on the YouTube channels of AIR News, DD News, the PMO, and the Ministry of Information and Broadcasting. Akashvani will broadcast the programme in regional languages immediately after the Hindi broadcast.

**IMD-WEATHER**

India Meteorological Department (IMD) has issued an orange alert for heavy to very heavy rainfall at isolated places of Odisha. The Met department predicted heavy rainfall over Bihar, Chhattisgarh, East Madhya Pradesh, Gangetic West Bengal, Jharkhand, Uttarakhand and North-Eastern states tomorrow. The department also forecasted thunderstorms accompanied with lightning likely to hit isolated places of Andhra Pradesh, Karnataka, Tamil Nadu Puducherry & Karaikal and Jammu-Kashmir-Ladakh. Meanwhile, parts of Delhi received very light to light rain today. IMD has said that the national capital will witness partly cloudy sky tomorrow.

**SCINDIA - SANCHAR SAATHI**

Communications Minister Jyotiraditya M. Scindia today hailed the citizen centric initiative, Sanchar Saathi's record recovery of lost or stolen mobile handsets in a single month across the country. In a social media post, Mr Scindia said that Sanchar Saathi has helped to recover 77 thousand 692 lost or stolen mobile handsets in the month of July. He also described the achievement as milestone powered by citizen trust, smarter technology and seamless coordination between department of Telecommunications, telecom operators and the police departments across the country. The Ministry of Communications said that the accomplishment highlights growing public trust in the initiative, showcasing citizen empowerment through technology-driven governance. It said that the significant mark is the result of a robust and indigenous platform, integrated automated workflows and real-time device traceability. A lost or stolen handset can be reported by the citizen on Sanchar Saathi in simple steps through the www.sancharsaathi.gov.in portal or the Mobile App. Once reported the mobile handsets is blocked in Indian telecom network preventing the misuse of such devices. Any attempt to use the lost or stolen handset is captured by the network generating alert to the citizen and the police station for recovering and return to rightful owner.

**REV. FOREX RESERVES**

India’s foreign exchange reserves surged by 12.4 billion US dollars (USD) to a record high of 729.3 billion US dollars during the week ended August 21. According to the Reserve Bank of India data, Foreign currency assets, the largest component of the reserves, increased by 9.4 billion USD to 591.3 billion USD during the week. Gold reserves added 2.8 billion USD to 114.2 billion US dollars. Special Drawing Rights rose by 112 million USD to 18.8 billion USD. Country's reserve position with the International Monetary Fund added 26 million USD to around 4.9 billion USD.

**REV GOVT - SUGAR**

The Government has said that there is no shortage of sugar in the country and all necessary measures will be taken for adequate availability of sugar at reasonable prices. Consumer Affairs Ministry said that ex-mill sugar prices have declined by around 20 per cent in recent days, while retail sugar prices have also started coming down. The Ministry said, it has taken a series of proactive measures to ensure adequate availability of sugar and prevent artificial tightening of supplies in the domestic market. The Government has been closely monitoring sugar prices, stocks and movement across the country. Our correspondent reports that Government has decided to introduce a fortnightly sugar allocation system from next month, replacing the existing monthly quota system to ensure that sugar reaches the market in a timely manner.

**FUR REV INDIA - NEPAL FLASH FLOOD**

The Ministry of External Affairs has said that 320 Indian nationals remain uncontactable or are reportedly missing following the flash flood tragedy on Wednesday. Addressing the media in New Delhi today, External Affairs Ministry spokesperson Randhir Jaiswal said that around 100 people of Indian origin, holding other nationalities also remain uncontactable. He said 63 Indian nationals working at the Trishuli-1 Hydropower Project were rescued from the affected area. He said, another 96 Indian nationals who were stranded on the Chinese side have safely crossed into Nepal by land and efforts are underway to evacuate them. Mr Jaiswal informed the media that twenty-one Indian nationals from Tamil Nadu, who had arrived in Kathmandu from the flood-affected area yesterday, have reached New Delhi this afternoon.

**(Byte - Randhir Jaiswal)**

Meanwhle, the third flight carrying ten tonnes of humanitarian assistance has departed for Kathmandu. External Affairs Minister Dr S Jaishankar informed this in a social media post. The Minister said that the assistance includes portable generator sets, dignity kits, food packets and water purification tablets. Dr Jaishankar said that an 11-member team of doctors, paramedics and Recce team for Tunnel rescue operations is also on-board. He also reiterated India’s support to Nepal’s ongoing relief and rescue efforts. Earlier, India had sent more than 47 tonnes of emergency relief supplies in two flights. External Affairs Minister Dr Jaishankar today met the group of 21 pilgrims belonging to Tamil Nadu in New Delhi who were rescued from Nepal. Later talking to the media, he thanked the government of Nepal and its Army for the rescue efforts.

**(Byte - Dr Jaishankar)**

On the Chinese side, External Affairs Ministry spokesperson Jaiswal said that around 400 Indian nationals are safe and in contact with their families. He said, the Indian Embassy in Beijing is coordinating with local authorities, team leaders and travel agents to facilitate their evacuation.Mr Jaiswal said that the government has set up a control room in the Ministry of External Affairs, which is working round the clock. He said, Indian embassies, both in Kathmandu and Beijing, have also set up 24 X 7 helplines.

**(Byte - Randhir Jaiswal)**

**INDIA - NEPAL FLASH FLOOD**

The death toll from devastating flash floods in Nepal and Tibet has risen to 579, with 1924 people still missing. According to the date released by the Nepal's National Disaster Risk Reduction and Management Authority (NDRRMA) 579 bodies have been recovered so far, while 101 injured people are undergoing treatment in hospitals. The missing figure of 1,924 includes people from hydropower projects, foreign nationals, civilians and security and government personnel. As many as 933 people from hydroelectric projects are reported missing, while 517 foreign nationals remain unaccounted for.

Meanwhile India has stepped up humanitarian assistance to Nepal affected by flash floods as the third flight carrying ten tonnes of humanitarian assistance has departed for Kathmandu last evening. External Affairs Minister Dr S Jaishankar informed this in a social media post that the assistance includes portable generator sets, dignity kits, food packets and water purification tablets. Dr Jaishankar said that an 11-member team of doctors, paramedics and Recce team for Tunnel rescue operations is also on-board. He also reiterated India's support to Nepal's ongoing relief and rescue efforts.

The Ministry of External Affairs has said that 320 Indian nationals remain uncontactable or are reportedly missing following the flash flood tragedy on Wednesday. External Affairs Ministry spokesperson Randhir Jaiswal said, around 100 people of Indian origin, holding other nationalities also remain uncontactable. Addressing the media in New Delhi yesterday, Mr Jaiswal said that 63 Indian nationals working at Trishuli-1 Hydropower Project were rescued from the affected area. Mr Jaiswal informed the media that twenty-one Indian nationals from Tamil Nadu, who had reached Kathmandu from the flood-affected area have arrived in New Delhi yesterday.